ప్రపంచ రికార్డు బాలునికి ఎంఎల్‌ఎ అభినందన

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం గ్రామానికి చెందిన నాలుగేళ్ల చిన్నారి ఊర అభిజయ్ 3 నిమిషాల 10 సెకన్లలో 197 దేశాల జెండాలను గుర్తించి అసాధారణ ప్రతిభ కనబరిచాడు. ఈ అరుదైన ఘనతకు ప్రపంచ రికార్డు సృష్టించిన బాలుని రాజానగరం ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. కలామ్స్ వరల్డ్ రికార్డు, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అచీవర్ అవార్డు సాధించాడు. అభిజయ్ అసాధారణమైన జ్ఞాపకశక్తితో కేవలం నాలుగేళ్ల చిన్న వయసులోనే ప్రపంచ రికార్డు సాధించడం గొప్ప విషయం అన్నారు.

అభిజయ్‌ను అభినందిస్తున్న ఎంఎల్‌ఎ

ఉత్సాహంగా.. బాలోత్సవం..

- 3వ గోదావరి బాలోత్సవం ప్రారంభం
- బాలోత్సవ థీమ్ సాంగ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

పిల్లల్లో వ్యక్తిత్వ వికాసానికి గోదావరి బాలోత్సవం దోహదం చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నగరంలోని ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాలలో 31 గోదావరి బాలోత్సవంలో మంత్రి దుర్గేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బాలోత్సవ పతాకాన్ని గోదావరి బాలోత్సవ ఆహ్వాన సంఘం అధ్యక్షులు, తిరుమల విద్యా సంస్థల అధినేత నున్న తిరుమలరావు, ఆహ్వాన సంఘం అసోసియేట్ అధ్యక్షులు ఎస్‌వివి.కృష్ణకుమార్ ఆవిష్కరించారు. అనంతరం సభలో మంత్రి దుర్గేష్ మాట్లాడారు. విద్యాబోధనతో పాటు పిల్లల్లో దాగివున్న సజనాత్మక శక్తులను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు బాలోత్సవం స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి, తిరుమల విద్యా సంస్థల అధినేత నున్న తిరుమలరావు, సిసిసి ఎండి పంతం కొండలరావు, ప్రముఖ నాట్యాచారి సప్పా దుర్గాప్రసాద్ మాట్లాడారు. గోదావరి బాలోత్సవ లక్ష్యాలను ఆహ్వాన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.తులసి వివరించారు. బాలోత్సవం థీమ్ సాంగ్‌ను మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ కె.వాసుదేవరావు, ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తిరుపాద్యం, ఎల్‌ఐసి సీనియర్ మేనేజర్ సత్యనారాయణ సాహు, బాలోత్సవం నిర్వాహకులు టి.క్రాంతికుమార్, ఆర్గనైజర్లు నవీనకుమారి, కోలా సత్యనారాయణ, పువ్వుల ఆనంద్ పాల్గొన్నారు.

గోదావరి బాలోత్సవంతో పండగ వాతావరణం

రాజమహేంద్రవరంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న బాలోత్సవంతో విటి డిగ్రీ కళాశాల ప్రాగణం పండగ వాతావరణాన్ని తలపిస్తోంది. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి తరలి వచ్చిన విద్యార్థులతో కళాశాల మైదానం కళకళలాడింది. వివిధ వేషధారణలతో పిల్లలు ఒకే చోట చేరడం, తమ కోసం ఏర్పాటు చేసిన స్టేజీల వద్ద ఒకరిని, మరొకరు పలుకరించుకుంటూ సందడి చేశారు. పిల్లల పండుగకు ముందు నుంచే నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కళాశాల ప్రాగణం ప్రారంభంలోనే రెండు రోజుల ప్రోగ్రాలు తెలుపుతూ భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. సీనియర్, జూనియర్స్ ప్రోగ్రాంలను విడివిడిగా ఏర్పాటు చేసారు. ఆయా ప్రోగ్రామ్‌లకు అనుభవజ్ఞులైన జడ్జిలను నియమించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఏవిధమైన ఇబ్బందులూ కలుగకుండా స్టేజ్‌ల వద్దే కుర్చీలు, తాగునీటి సదుపాయం ఏర్పాటు చేశారు. విద్యార్థుల సౌలభ్యం కోసం ప్రత్యేక రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రత్యేక హెల్ప్ సెంటర్ ఏర్పాటు చేశారు. వాలంటర్ల ద్వారా ఈ హెల్ప్‌లైన్ నుండి సేవలు అందించారు. విద్యార్థుల కోసం ప్రతేక టాటూ సెంటర్ ఏర్పాటు చేసి ఉచితంగా టాటూలు వేయించారు. ఈ టాటూ సెంటర్ ఉదయం నుంచి సాయంత్రం వరకూ విద్యార్థులతో సందడిగా ఉంది. ఉత్సవాలకు హాజరైనవారందరికీ ఉచిత భోజన సదుపాయాలు కల్పించారు.

సభలో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్

బాలోత్సవంలో పాల్గొన్న చిన్నారులు, పెద్దలు

బాలోత్సవానికి తరలి వస్తున్న చిన్నారులు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

బాలోత్సవం చాలా బాగుంది

బాలోత్సవాల్లో భాగంగా మొదటి రోజు శనివారం మంచి వాతావరణంలో కార్యక్రమాలు జరిగాయి. ఇటువంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ భయటకు వస్తుంది. రెండో రోజు కూడా కార్యక్రమాలు విజయవంతం అవుతాయి. విద్యార్థులు తమ ప్రతిభను తెలియపర్చుడంతో పాటు ఆనందంగా గడిపారు.

- రత్నం టీచర్, వెంకాయమ్మపేట, ఎంపిపి స్కూల్

పిల్లల్లో చురుకుదనం పెరుగుతుంది

ఇటు వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లల్లో భయం పోతుంది. తద్వారా చురుకుదనం పెరుగుతుంది. విశాలవంతమైన కళాశాల ప్రాగణంలో మంచి వాతావరణంలో ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు ఒకరి అభిప్రాయాలను మరొకరు పంచుకునే పరిస్థితులు కల్పించారు. భవిష్యత్తులో ఇదే తరహాలో నిర్వహించాలి.

-శ్రీదేవి, హెచ్‌ఎం, కడియం మండలం

నిర్వాహకులకు అభినందనలు

బాలోత్సవ మొదటి రోజు విజయవంతంగా ముగిసింది. అందుకు నిర్వాహకులతో పాటు వారికి సహాయ సహకారాలు అందించిన వాలంటీర్లు, జడ్జిలకు ప్రత్యేకంగా అభినందలు. తొలి రోజు కార్యక్రమం ప్రారంభం నుంచి చివరి వరకూ ఎటువంటి ఇబ్బందులూ లేవు. ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఎంతో క్రమశిక్షణ పాటించారు.

-పిఎస్.రవికాంత్, సీనియర్ జర్నలిస్టు.

చాలా ఆనందంగా ఉంది

పాఠశాల స్థాయి విద్యార్థులతో ఒకే ప్రాగణంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం చాలా శుభపరిణామం. ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులను ఒకే చోటకు చేర్చి వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు నిర్వహకులు మంచి కార్యక్రమం నిర్వహించారు. రెండో రోజు కూడా ఇదే వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా ముగుస్తుంది.

-జడ్జి రేలంగి ఉదయ భాస్కర్

సదస్సులో మాట్లాడుతున్న జడ్జి అనురాధ

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

ప్రజాశక్తి-కొవ్వూరు

లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా సమయం డబ్బు ఆదా అవుతాయని జిల్లా తొమ్మిదో అదనపు జడ్జి ఎం.అనురాధ సూచించారు. కొవ్వూరు కోర్టు ప్రాంగణంలో శనివారం డిసెంబర్ 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌పై కక్షిదారులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ చేసుకోదగిన క్రిమినల్ సివిల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కేసులపై అప్పీల్‌కు వెళ్లే అవకాశం ఉండదన్నారు. ఇరుపక్షాలు పరస్పరం రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జివిఎల్.సరస్వతి, జూనియర్ సివిల్ జడ్జి జి.సాయికృష్ణ, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.నాగలక్ష్మి, బార్ ప్రెసిడెంట్ విఎన్‌వి.నాగ మధు, సిఐ పి.విశ్వం పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పుష్కరాలకు ముందే పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులను ముందే పూర్తి చేయాలని మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పుష్కరాలపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన ఎంఎల్‌ఎలు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో శనివారం విస్తత సమావేశం నిర్వహించారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఉభయ గోదావరి జల్లాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా పుష్కరాలకు భారీ స్థాయిలో సన్నద్ధమవుతున్నట్టు తెలిపారు. శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, ఇప్పటికే అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అంచనాలతో ముందుకొచ్చారని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సమర్ధవంతమైన ఏర్పాట్లు చేస్తామని మంత్రి తెలిపారు. భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని రవాణా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారిస్తున్నట్టు తెలిపారు. ప్రతిష్టాత్మక అఖండ గోదావరి ప్రాజెక్టును పుష్కరాల నాటికి పూర్తి చేసి, యాత్రికులకు పర్యాటక అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజా ప్రతినిధుల నుంచి సంబంధిత ప్రాంతాల పనుల వివరాలు సేకరించి, అన్ని ప్రతిపాదనల్లో చేర్చాలని మంత్రి సూచించారు. నిడదవోలు రైల్వే స్టేషన్ అభివృద్ధి చెయ్యాలని, స్పెషల్ ట్రైన్స్ ఆగేలా చూడాలని రైల్వే అధికారులకు సూచించారు. ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ పుష్కరాల నేపథ్యంలో శాఖలవారీగా ప్రతి అంశంపై కూలంకషంగా చర్చించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఎంఎల్‌ఎలు ముప్పిడి వెంకటేశ్వరరావు, ఆదిరెడ్డి శ్రీనివాస్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, ఎంఎల్‌సిలు సోము వీర్రాజు, పేరాబత్తుల రాజశేఖరం, జెసి వై.మేఘా స్వరూప్, డిఆర్‌ఒ టి.సీతారామ్మూర్తి అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్

ఇవిఎం గొడౌన్ పరిశీలన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం ఇవిఎం గొడౌన్‌ను డిఆర్‌ఒ టి.సీతారామూర్తి పరిశీలించారు. స్థానిక ఎఫ్‌సిఐ గోడౌన్‌లో ఉన్న ఇవిఎలంను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాల వారీగా భద్రపరిచిన ఇవిఎంలను పార్టీ ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేసి, సంబంధిత రిజిస్టర్‌లో సంతకాలు చేసినట్లు పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లు నిరంతరం సిసి కెమెరాల పర్యవేక్షణలో ఉంచినట్టు తెలిపారు. సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చినట్లు తెలిపారు.

ఆక్రమణల తొలగింపుపై చర్యలేవీ..

ప్రజాశక్తి-కొవ్వూరు

మీడియాతో మాట్లాడుతున్న ఎండి రఫీ ఉల్లా బేగ్

కాపవరం రెవిన్యూ పరిధిలో ఆక్రమణలపై ఫిర్యాదు చేసి ఏడాది ఏడాది కావస్తున్నా అధికారులు ఇంతవరకూ చర్యలు తీసుకోలేదని అధ్యక్షుడు ఎండి రఫీ ఉల్లా బేగ్ ఆరోపించారు. శుక్రవారం కాపవరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతేడాది డిసెంబర్ 12న దొమ్మేరులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆక్రమణలు తొలగించాలని ఫిర్యాదు చేశానన్నారు. కాపవరంలో బంధచెరువు మరుగొమ్మి ఆక్రమణకు గురైందన్నారు. వర్షాకాలం చెరువు నిండినప్పుడు నీరు బయటకు వెళ్లే అవకాశం లేకపోవడంతో పక్కనే ఉన్న ఎస్‌సి ఏరియా ముంపు బారిన పడుతోందన్నారు. రాళ్లమడుగు-మీనానగరం పుంత రోడ్డు ఇరువైపులా ఆక్రమించుకున్నారన్నారు. ధర్మవరం రోడ్డు నుంచి కాపవరంలోకి వెళ్లే పుంత రోడ్డు ఆక్రమణ కారణంగా రైతులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాపవరం జిఎంటి రోడ్డు నుంచి నందమూరు వెళ్లే పుంత రోడ్డు ఆక్రమణకు గురైందన్నారు. అధికారుల స్పందించకుంటే ఈ ఆక్రమణలపై పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

నిడదవోలు సమగ్ర అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నిడదవోలు

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్

నిడదవోలు మున్సిపాలిటీ ఏర్పాటై 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవాల్లో ఎంపీ పురందేశ్వరి ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి కందుల దుర్గేష్ ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరితో కలిసి మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు మున్సిపాలిటీకి స్పెషల్ గ్రేడ్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జిఒను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ సాధారణ నిధుల్లో భాగంగా రూ.72.45 లక్షల అంచనా వ్యయంతో నిడదవోలు పురపాలక సంఘ పరిధిలో 4, 12, 18, 19, 26 వార్డులలో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గ్రేడ్ 2 మున్సిపాలిటీగా ఉన్న నిడదవోలు అభివద్ధికి నోచుకోలేదని, ఈ క్రమంలో గ్రేడ్ 1 మున్సిపాలిటీ హోదా కల్పించి అభివృద్ధి చేయాలని మంత్రి నారాయణను కోరినట్టు మంత్రి దుర్గేష్ తెలిపారు. స్పెషల్ గ్రేడ్ హోదాతో నిడదవోలు పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గడిచిన 15 నెలల కాలంలో పట్టణంలో దాదాపు రూ.151 కోట్లు అభివద్ధి పనులకు ఖర్చు చేశామని తెలిపారు. ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ నిడదవోలు అభివృద్ధిలో మంత్రి కందుల దుర్గేష్ నిమగ్నమయ్యారని ప్రశంసించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్

5న మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

డిసెంబర్ 5న విద్యాశాఖ ఆధ్వర్యంలో 956 పాఠశాలల్లో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ నిర్వహిస్తున్నట్టు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో జిల్లా మొత్తం 93,399 మంది విద్యార్థులు, 2,00,000 మందికి పైగా తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులను ఒక వేదికపైకి తీసుకువచ్చి, పాఠశాల-సమాజ అనుసంధానాన్ని మరింత బలపరిచేలా కార్యక్రమాలు రూపొందించినట్టు తెలిపారు. జెసి వై.మేఘా స్వరూప్, ఎంఎల్‌సి పి.రాజశేఖర్, ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధి కోసం 'రైతన్నా మీకోసం'

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులను అభివృద్ధి చేసేందుకు రైతన్నా మీకోసం కార్యక్రమం చేపట్టినట్టు ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. శనివారం వేలివెన్ను లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులతో మాట్లాడారు. సిఎం సందేశం కలిగిన కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పిఎన్‌డి ప్రసాద్, ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ రామారావు, ఎఒ బి.రాజారావు, టిడిపి మండల అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ పాల్గొన్నారు.

పలువురికి జ్యోతుల నవీన్ పరామర్శ

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని రంపఎర్రంపాలెం, తంటికొండ, వెదురుపాకలో పలు కుటుంబాలను టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పరామర్శించారు. టిడిపి రంపఎర్రంపాలెం గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్యం పెద్దబ్బులు తండ్రి శ్రీరామ్మూర్తి ఇటీవల మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన కసిరెడ్డి రవి తల్లి ఇటీవల మృతి చెందంతో వారి కుటుంబాలను పరామర్శించారు. తంటికొండలో బదిరెడ్డి రవి సోదరుడు బడిరెడ్డి రాంబాబు ఇటీవల మతి చెందారు, అదే గ్రామానికి చెందిన తంటికొండ దేవస్థానం డైరెక్టర్ చింతల నాగు తండ్రి సూర్యారావు మృతి చెందారు. దళిత నాయకులు పల్ల నరేష్ పెదనాన్న పల్ల బాబ్జి ఇటీవల మృతి చెందారు. తంటికొండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గెడ్డం బాబు బావ యేట వెంకటేశ్వర్లు, అదే గ్రామానికి చెందిన పూడి రాజు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలను నవీన్ పరామర్శించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, ఉంగరాల రాము, పిల్లా చంటిబాబు, మంగరౌతు రామకృష్ణ, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర, బదిరెడ్డి బాబీ, గునిపె భరత్, పాల్గొన్నారు.

వంగలపూడిలో ప్రజా దర్బార్

ప్రజాశక్తి - సీతానగరం

వంగలపూడిలో శుక్రవారం ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, కూటమి నేతలతో కలిసి ఎంఎల్‌ఎ బలరామకృష్ణ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీలు అందించేందుకు పరిసర గ్రామాల ప్రజలు పోటెత్తారు. ప్రజల నుంచి సమస్యల అర్జీలను అందుకున్నారు. పలు సమస్యలను అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. సాంకేతిక, ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాననిఎంఎల్‌ఎ భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. కూటమి పాలనలో నియోజకవర్గంలో మార్పు తీసుకొచ్చేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీనివాస్, వంగలపూడి సర్పంచ్ కొంచ అన్నపూర్ణ, సొసైటీ చైర్మన్లు మద్దిపాటి సుజీరాజు, కాండ్రు శేఖర్ పాల్గొన్నారు.

వాలీబాల్ జట్లకు క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-కొవ్వూరు

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వాలీబాల్ బాలుర జట్ల ఎంపిక పూర్తయినట్లు కొవ్వూరు గౌతమి వాలీబాల్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు పరిమి హరిచరణ్ తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్, యూత్, సీనియర్ జట్ల ఎంపిక కొవ్వూరు ఎన్‌టిఆర్ క్రీడా ప్రాంగణంలోని అల్లూరి వెంకటేశ్వరరావు వాలీబాల్ గ్రౌండ్స్‌లో శనివారం నిర్వహించామన్నారు. మొత్తం అన్ని విభాగాల్లోనూ కలిపి 200 మంది బాలురు హాజరయ్యారు. వీరిలో సబ్ జూనియర్ 16 మంది, జూనియర్ 16 మంది, యూత్ 16 మంది, సీనియర్ విభాగంలో 16 మంది క్రీడాకారులు ఎంపికయ్యారన్నారు. గౌతమి వాలీబాల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి సూరపనేని చిన్ని, జిల్లా ట్రెజరర్ కొయ్యల ప్రసాద్ ఇస్మాయిల్, డి.సత్యనారాయణ, వి.విజయ్, రాయుడు. సూర్యచంద్రం పీడీలు కోడి రామకుమార్, బి.సతీష్, జె.సురేష్, ఇ.రామకృష్ణ పాల్గొన్నారు.

జట్లకు ఎంపికైన వాలీబాల్ క్రీడాకారులు

సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం



చెక్కులు పంపిణీ చేస్తున్న బూరుగుపల్లి శేషారావు

నిడదవోలుతో పాటు నియోజకవర్గంలోని ఉండ్రాజవరం, పెరవలి మండలాల నుంచి సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు చెక్కులు పంపిణీ చేశారు. వేలివెన్నులోని ఆయన స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రూ.15 లక్షల 68,200లకు సంబంధించిన చెక్కులను 37 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, బీమా తదితర పథకాలలో కాక అత్యవసర నిమిత్తం, తమ సొంత డబ్బులతో తక్షణ వైద్య సహాయం చేయించుకుని, సంబంధిత బిల్లులు సమర్పించి పలువురు సిఎం రిలీఫ్ ఫండ్ పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

6 కేసుల్లో 12 మంది అరెస్ట్

ప్రజాశక్తి – కాకినాడ

జిల్లాలో నమోదు అయిన ఆరు కేసుల్లో 12 మంది నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్‌పి జి.బిందుమాధవ్ తెలిపారు. శనివారం జిల్లా పోలీసుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా వివిధ కేసుల్లో 350 గ్రాముల బంగారం, 12 కిలోల 400 గ్రాముల వెండి ఆభరణాలు సహా మొత్తం రూ. 59.60 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాటిలో రూ.40 లక్షల విలువైన బంగారు భరణాలు, రూ.19.60 లక్షల విలువైన వెండి ఆభరణాలు ఉన్నాయన్నారు. అన్నవరం ఇంటి దొంగతనం కేసులో 172 గ్రాముల బంగారం, 1.4 కిలోల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. ప్రత్తిపాడు గోల్డ్ షాప్ దొంగతనం కేసులో 11 కిలోల వెండి ఆభరణాలు ఉన్నాయన్నారు. ఈ కేసులో 11 మంది నిందితులు ఉన్నారని, వీరిలో నలుగురు కార్ గ్యాంగ్, నలుగురు లోకల్ గ్యాంగ్, 9 మందిని అరెస్ట్ చేయగా, ఇద్దరు కార్ గ్యాంగ్ పరారీలో ఉన్నారన్నారు. ప్రధాన నిందితుడి వాంగ్మూలం ఆధారంగా తాడేపల్లిగూడెం మండలంలో కర్రి సాయి చంద్రారెడ్డి ఇంటి వద్ద నుంచి 11 కిలోల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో ఇంకా నలుగురు నిందితులు అరెస్టు కావాల్సి ఉందని తెలిపారు. జగ్గంపేట, తుని, విజయవాడ పరిధిలో జరిగిన బ్యాగ్ లిఫ్టింగ్ కేసుల్లో జగ్గంపేట పోలీసులు మొత్తం 176 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారన్నారు.

దొంగల గ్యాంగ్ అరెస్ట్

జగ్గంపేట, తుని, గవర్నర్‌పేట తదితర ప్రాంతాల్లో నమోదు అయిన 4 కేసులకు సంబంధించిన 176 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకుని, ఇద్దరు మహిళా నిందితులను అరెస్టు చేసినట్టు తెలిపారు. ఈ కేసులను ఛేదించడంలో ప్రతిభ చూపిన ఎస్‌పి ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో కాకినాడ స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి కెవి.సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి – పెద్దాపురం

స్థానిక బంగారమ్మ గుడి వీధిలోని తులసి సత్యనారాయణ తాటాకు ఇల్లు శనివారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమయింది. ప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా ప్రాంతానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే ఇంటిలోని అన్ని సామాన్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.5 లక్షల వరకూ ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు.

మహిళ పర్సులో బంగారం చోరీ

ప్రజాశక్తి – ఆత్రేయపురం

వాడపల్లి వెంకన్న ఆలయంలో శనివారం ఒక మహిళ ప్రదక్షణలు చేస్తుండగా ఆమె పర్సులో ఉన్న 20 గ్రాముల బంగారు నెక్లెస్‌ను గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శించుకునేందుకు హైదరాబాదుకు చెందిన పున్నపు శివలక్ష్మి శనివారం వచ్చారు. ఆమె ఆలయ మడవీధులలో ఆమె మెడలో ఉన్న 20 గ్రాముల బంగారు నెక్లెస్‌ను పర్సులో పెట్టుకుని ప్రదక్షణ చేస్తోంది. ఈ విషయాన్ని గమనించిన గుర్తు తెలియని వ్యక్తి ఆమె వద్ద ఉన్న పర్సును దొంగలించాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎస్.రాము తెలిపారు.

ఐటిడిఎ ఏర్పాటుకు కేంద్రం సానుకూలం

ప్రజాశక్తి – కాకినాడ

శంఖవరం మండలంలోని పెద్ద మల్లాపురం కేంద్రంగా ఐటిడిఎ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసిందని ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు సంబంధిత మంత్రిత్వ శాఖ నుంచి శుక్రవారం లిఖితపూర్వక సమాధానం వచ్చిందని తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని గిరిజన గ్రామాలతోపాటు, కోటనందూరు మండలంలోని గిరిజన గ్రామాలతో కలిపి నూతన ఐటిడిఎ ఏర్పాటు చేయాలని స్థానిక గిరిజనులు పోరాటం చేస్తున్నారన్నారు, ప్రస్తుతం రెండు నియోజకవర్గాల్లో 5 మండలాల్లో ఉన్న 59 గిరిజన గ్రామాల్లో 2011 జనాభా లెక్కల ప్రకారం 18,440 పైబడి గిరిజనులు ఉన్నారని, ఈ గ్రామాలు ప్రస్తుతం రంపచోడవరం ఐటిడిఎ పరిధిలో ఉన్నాయన్నారు. అయితే జిల్లాల పునర్విభజన తర్వాత రంపచోడవరం ఐటిడిఎ అల్లూరి సీతారామరాజు జిల్లాలో విలీనం కావడంతో సమస్య మరింత జటిలమైందన్నారు. గిరిజనుల ఆకాంక్ష మేరకు నూతన ఐటిడిఎ ఏర్పాటు చేయాలని కోరుతూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లానని, సిఎం చంద్రబాబు నాయుడు సైతం కేంద్రానికి లేఖ రాసినట్లు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి పెద్ద మల్లాపురం కేంద్రంగా నూతన ఐటిడిఎ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నామని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు పంపిస్తే తగిన చర్యలు తీసుకుంటామని లేఖను పంపించినట్లు ఆయన తెలిపారు. తాజాగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు లేఖలు రాయడం జరిగిందన్నారు. నూతన ఐటిడిఎ ఏర్పాటు ద్వారా గిరిజన గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గిరిజనుడికి చేరే అవకాశం ఏర్పడుతుందన్నారు.

సర్వేను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి – కాకినాడ

జిల్లాలో జరుగుతున్న స్వమిత్వ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. స్వమిత్వ సర్వే పురోగతిపై కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి శనివారం సర్వే, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో తహశీల్దార్లు, మండల సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఆస్తి యాజమాన్య హక్కులను అందించే దానికి భారత ప్రభుత్వం స్వమిత్వ పథకం ప్రారంభించిందన్నారు. ఈ పథకం కింద జిల్లాలో 217 రెవెన్యూ గ్రామాలను గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గ్రౌండ్ ట్రూతింగ్ 99 శాతం, వెరిఫికేషన్ ప్రక్రియ 65 శాతం పూర్తి అయ్యిందని తెలిపారు. డిసెంబర్ 02 నాటికి వెరిఫికేషన్ ప్రక్రియ తప్పనిసరిగా నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.

పాలకుల నిర్లక్ష్యం...రోగులకు ఇక్కట్లు

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం ప్రతినిధి

పాలకుల నిర్లక్ష్యపు జబ్బు రోగులకు శాపంలా మారింది. ఉమ్మడి జిల్లాలో పేదలకు సేవలందించాల్సిన ప్రభుత్వ వైద్యం క్రమంగా దూరమవుతోంది. రాజమహేంద్రవరం జిజిహెచ్‌లో కాలం చెల్లిన మందులుపంపిణీ చేస్తున్నారని ఇటీవలే విమర్శలు మూటగట్టుకున్న విషయం విధితమే. ఈ నేపధ్యంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి స్పందించినా... స్థానిక నాయకులు నోరు మెదకపోవటం చిత్తశుద్ధిని దర్పణం పడుతోంది. మరోవైపు ఆస్పత్రి సూపరింటెండెంట్ తన పారదర్శకతను చాటుకునేందుకు చేసిన ప్రయత్నం పూర్తిగా విఫలమైంది. ఏపిఎంఎస్ఐడిసి అధికారి డ్రగ్‌స్టోర్‌లో జరిపిన విచారణలో ఫార్మసిస్టులు, వారి పనితీరును పర్యవేక్షించాల్సిన వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమైంది. మరోవైపు కాకినాడ జిజిహెచ్‌లో నగదు మామూళ్లు చెల్లించనిదే అక్కడ వైద్యం లభించటం లేదని రోగులువాపోతున్నారు. ఈ అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేయాల్సిన అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఇంకో వైపు కార్మికులకు సంజీవని అయిన ఇఎస్ఐ ఆస్పత్రి పైన పటారం..లోన లొటారం అన్న చందంగా తయారైంది. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ ఆస్పత్రిని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇటీవలే ప్రారంభించారు. అయితే సిబ్బంది నియామకం, ఆస్పత్రి అవసరాలకు కావల్సిన సామాగ్రి, కీలకమైన మందులు ఇవ్వడంలేదని సున్నస్తు. జిల్లాలోని పాలకులు ఇప్పటికైనా బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రభుత్వ వైద్యం పేదలకు చేరువ చేయాలి.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలు మూడు కాదు.. నాలుగు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తాజాగా నాలుగు జిల్లాలుగా రూపాంతరం చెందటం చర్చనీయాంశమైంది. గతంలో కాకినాడ కేంద్రంగా పరిపాలన సాగిన విషయం విధితమే. ఈ నేపధ్యంలో గత ప్రభుత్వం 2022లో కాకినాడ, రాజమహేంద్రవరం, కోనసీమ పార్లమెంట్ నియోజకవర్గాలతో మూడు జిల్లాలుగా ప్రకటించింది. అయితే కొన్ని మండలాలు జిల్లా కేంద్రాలకు సుదూర ప్రాంతాలలో ఉండటంతో ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ నేపధ్యంలో అక్కడక్కడా ఉద్యమాలు సైతం జరిగాయి. అయితే తేదేపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎట్టకేలకు మార్పులు, చేర్పులకు తెర తీసింది. తాజాగా రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ప్రకటించటంతో పాటు కాకినాడ డివిజన్‌లో ఉన్న సామర్లకోటను పెద్దాపురం డివిజన్‌లో కలిపారు. మండపేట నియోజకవర్గాన్నికోనసీమ జిల్లాలో ఉన్న మండపేట నియోజకవర్గాన్ని పూర్తిగా తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయనున్నారు. తాజాగా చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణను ఏ మేరకు పరిశీలిస్తారో వేచి చూడాల్సి ఉంది.

ఊరించి..ఉసూరుమనిపించి

డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ పర్యటన కోనసీమ రైతులను ఊరించి ఉసూరు మనిపించారనే అభిప్రాయం వ్యక్తమైంది. రొయ్యల చెరువుల కారణంగా కొబ్బరితోటలు ధ్వంసం అయిపోతున్న నేపథ్యంలో చేపట్టిన ఈ పర్యటనలో పవన్ కళ్యాణ్ ఎటువంటి స్పష్టమైన హామీ ఇవ్వకపోవటం రైతులను నిరాశకు గురి చేసింది. తెలంగాణ ప్రజల దిష్టి తగిలిందని, గత ప్రభుత్వమే దీనికి కారణమని, తానేమి ముఖ్యమంత్రి కాదు అంటూచేసిన వాఖ్యలు విమర్శలకు దారి తీసాయి. గతంలో మత్స్యకారులతో సమావేశంలోనూ ఇదే తీరుగా వ్యవహరించారు. రొయ్యలసాగు ప్రారంభమైనప్పటి నుంచి భూ గర్భ జలాలు కలుషితమై కొబ్బరి తోటలతో పాటు ఇతర పంటలపైనా ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. చిత్తశుద్ధితో సమస్యను గుర్తించి పరిష్కరించాల్సిన పాకులు రాజకీయ ప్రయోజనం కోసం ప్రాకులాడటం రైతులను ఆలోచింప చేసింది. ఇప్పటికైనా బాధ్యతా యుతంగా వ్యవహరించకపోతే కోనసీమ ప్రజల వ్యతిరేకతకు గురికాక తప్పదని సుస్పష్టం.

ఉత్సాహంగా బాలోత్సవం

గోదావరి బాలోత్సవం ఉత్సాహంగా ప్రారంభమైంది. రాజమహేంద్రవరంలోని ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాల ఈ వేడుకలకు వేదికైంది. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి తొలి రోజు 5వేల మంది విద్యార్థులు హాజరై వివిధ రకాల ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థుల ఆటలు, పాటలతో కందుకూరి విద్యా సంస్థల ప్రాంగణం మార్మోగింది.

సన్మాన సభలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి గోపిమూర్తి

రాజు మాస్టారి సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి – సీతానగరం

రఘుదేవపురం పాఠశాల హెచ్‌ఎం సబ్బితి రాజు మాస్టారు సేవలు ఎనలేనివని ఎంఎల్‌సి బొర్రా గోపి మూర్తి ప్రశంసించారు. రాజు ఉద్యోగ విరమణ అభినందన సభ శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంఎల్‌సి గోపి మూర్తి మాట్లాడుతూ రాజు మాస్టారు 30 ఏళ్ల పాటు విద్యా సేవలందించి, ఎంతోమంది విద్యార్థుల అభివృద్ధికి, ఉన్నతికి కృషి చేశారని, విద్యార్థుల అభివృద్ధిని బట్టి ఆయన సేవలు శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ మాట్లాడుతూ రాజు మాస్టారు యుటిఎఫ్‌కు చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇ.శ్రీమణి ఆర్.పాపారావు, ఎం.పోసయ్య, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మంత్రి కందుల దుర్గేష్‌కు వినతిపత్రం అందిస్తున్న రాంబాబు

ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్ కోసం వినతి

ప్రజాశక్తి – నిడదవోలు

నిడదవోలు రైల్వే స్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ కల్పించాలని కోరుతూ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరికి పట్టణ ప్రజల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందించారు. దీనిపై ఎంపీ పురందేశ్వరి స్పందించి అనపర్తితో పాటు నిడదవోలులో హాల్ట్ కల్పిస్తున్నట్టు తెలిపారని సంఘం అధ్యక్షుడు జువ్వల రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిద్దే దయామణి పాల్గొన్నారు.

షష్ఠి ఉత్సవాల్లో అశ్లీల నృత్యాలు

ప్రజాశక్తి – సీతానగరం

మండలంలోని ముగ్గళ్లలో సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అశ్లీల నృత్యాలు వివాదాస్పదం అయ్యాయి. ఉత్సవాల నిర్వాహకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. సంగీత విభావరిలో కొంతమంది యువతులు, యువకులు సినిమా పాటలకు అభ్యంతరకరంగా, అశ్లీల నృత్యాలు ప్రదర్శించారు. ఈ విషయంపై స్పందించిన పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రదర్శనలో పాల్గొన్న యువతులు, యువకులు నిర్వాహకులపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్టు తెలిసింది.

వికలాంగురాలికి ట్రైసైకిల్ అందజేత

ప్రజాశక్తి–కొవ్వూరు

దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో వికలాంగురాలు రుద్ర వేణికి శనివారం ట్రైసైకిల్ అందజేశారు. ఆ సంస్థ చైర్మన్ ప్రత్తిపాటి నాగరాజు, సభ్యులు జోడాల వెంకట్, విటి.విల్సన్ రాజు, వైకె.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇప్పటివరకూ 250 మందికి కృత్రిమ అవయవాలు అందించినట్టు నాగరాజు తెలిపారు. కృత్రిమ అవయవాలు అవసరమైన వారు 9391089381 నెంబరులో సంప్రదించాలన్నారు.

రామకృష్ణకు ఎంఎల్ఎ ముప్పిడి పరామర్శ

ప్రజాశక్తి–చాగల్లు

టిడిపి నాయకుడు దొంగ రామకృష్ణ తల్లి ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరావు శనివారం పరామర్శించారు. ఆయన వెంట ఎఎంసి చైర్మన్ నాదెళ్ళ శ్రీరామ్ చౌదరి, కొవ్వూరు మాజీ మున్సిపల్ చైర్మన్ సురపేని చిన్ని, సొసైటీ అధ్యక్షులు బొల్లిన శివ నాగేంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతున్న క్రాంతిలాల్

బేటీ బచావో బేటీ పడావోపై అవగాహన

ప్రజాశక్తి–కడియం

బేటీ బచావో బేటీ పడావో, బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా కడియం హాస్టల్‌లో శనివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ, రక్షణ అధికారి జి.క్రాంతిలాల్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని తల్లితండ్రులు, గురువులు చెప్పిన మాట వింటూ అభివృద్ధి చెందాలని తెలిపారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలలపై లైంగిక వేధింపుల నిర్మూలన వ్యతిరేక చట్టం–2012, బాల్యవివాహ నిషేధ చట్టం–2006 గురించి వివరించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శిరీష, పావని, సరస్వతి, హాస్టల్ వార్డెన్ లక్ష్మి పాల్గొన్నారు.

ములపతి రాంబాబుకు మాతృవియోగం

ప్రజాశక్తి – నిడదవోలు రూరల్

నిడదవోలు మండలం విజ్జేశ్వరంలో వైసిపి నాయకులు ములపతి రాంబాబు మాతృవియోగంతో బాధ పడుతుండగా మాజీ ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు వారి కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామ సర్పంచ్ తిక్క శ్రీను, సుంకవల్లి శ్రీహరి, చోళ్ల రాజు, ఎల్లే నాని పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపిడిఒగా అచ్యుత రామకృష్ణ

ప్రజాశక్తి–చాగల్లు

డిప్యూటీ ఎంపిడిఒగా పి.అచ్యుత రామకృష్ణ శనివారం బాధ్యతలు సేకరించారు. ఆయన ఇప్పటి వరకూ తణుకు మండలం తేతలి పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలాభివృద్ధిలో గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి మండలంలో గ్రామాలు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేత

ప్రజాశక్తి –దేవరపల్లి

యర్నగూడెం బొల్లిన గంగరాజు జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు గ్రామానికి చెందిన యండపల్లి దొరబాబు రూ.15 వేల విలువైన క్రీడా సామగ్రిని వ్యాయామ ఉపాధ్యాయులు ఎల్.బుజ్జి బాబు అందించారు. దాతల సాయంతో విద్యాలయం మరింత అభివృద్ధి చెందుతుందని స్కూల్ తల్లితండ్రుల కమిటీ చైర్మన్ బొంతా సోమరాజు తెలిపారు. దాత యండపల్లి దొరబాబుకు సొసైటీ చైర్మన్ పెన్మెత్స సుబ్బరాజు, బొల్లిన విజయభాస్కర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఊబా చంద్రరావు, డి.వెంకటేశ్వరరావు, కె.సురేష్‌బాబు, డి.పతంజలి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎంఎల్ఎ వెంకటేశ్వరరావు

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి–కొవ్వూరు

సిఎం సహాయనిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం అందిన చెక్కులను ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు శనివారం లబ్ధిదారులకు అందజేశారు. కొవ్వూరు పట్టణం పసివేదలకు చెందిన నలుగురు లబ్ధిదారులకు రూ.2,24,299 విలువైన చెక్కులను ఆయ న అందజేశారు. కార్యక్రమంలో టూ మెన్ కమిటీ సభ్యులు జొన్నల గడ్డ సుబ్బరాయ చౌదరి, అభిమన్ చైర్మన్ మద్దిపట్ల శివ రామకృష్ణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు దాయన రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షుడు బేతిన నారాయణ, ముత్యాల రావు, సిద్దా దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

ముగ్గళ్లలో పౌర హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి – సీతానగరం

ముగ్గళ్ల గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిపిపి గుర్రాల జ్యోత్స్న, తహశీల్దారు శ్రీనివాస్, ఎస్ఐ రామ్ కుమార్, ఎఒ సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పౌర హక్కులు, వాటి ప్రాముఖ్యత గురించి చర్చించారు. షెడ్యూల్డ్ కులాల ప్రాంతంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా, అంటరానితనం నిషేధం, సామాజిక సమానత్వం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హేమంత్, విఆర్ఒ చిన్న పాల్గొన్నారు.

పలుచోట్ల స్వమిత్వ గ్రామసభలు

ప్రజాశక్తి–చాగల్లు

చాగల్లులో గ్రామ సర్పంచ్ వి.మనశ్శాంతి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. డిప్యూటీ ఎంపిడిఒ ఆర్.శ్రావణ కుమార్ హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి ఎండి అలీ లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించారు. చంద్రవరం పంచాయతీలో జరిగిన కార్యక్రమానికి ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలాధికారులు మాట్లాడుతూ, ప్రాపర్టీ కార్డులు పొంది బ్యాంకుల వద్ద నుంచి రుణాల పొందడానికి, వ్యక్తిగత అవసరాల నిమిత్తం వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు కమలావతి, రవి కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, ప్రజలు హాజరయ్యారు.

స్థానికంగా ఇళ్ల స్థలాల ఇచ్చేందుకు చర్యలు

ప్రజాశక్తి–కొవ్వూరు

వాడపల్లి, మద్దూరు, సీతంపేట గ్రామాల వాసులకు స్థానికంగానే ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపిపి కాకర్ల నారాయుడు పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఈ మూడు గ్రామాలకు కొవ్వూరు లేఔట్ త్రీలో ఇళ్ల స్థలాలు కేటాయించారన్నారు. సుమారు పది కిలోమీటర్ల దూరంలో ఇళ్లసలాలు కేటాయించడంతో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు రాలేదన్నారు. దీంతో లబ్ధిదారులు తమ పట్టాలను రద్దు చేయాలని కోరుతూ అఫిడవిట్లు అందజేశారన్నారు. పట్టాలను రద్దు చేసి ఒక్కొక్కరికీ మూడు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు అందిస్తుందని ఎంపిపి ప్రకటించారు.

ఫుడ్ ఫెస్టివల్‌ను పరిశీలిస్తున్న అధికారులు

జిల్లా స్థాయి ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం

ప్రజాశక్తి – ఉండ్రాజవరం

ఆహారోత్సవంలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిఇఒ కె.వాసుదేవరావు జిల్లా స్థాయి ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. అనంతరం తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బలవర్ధకమైన ఆహారం వల్ల కలిగే పోషక విలువలు, విటమిన్లు, ప్రోటీన్లతో కూడిన ఆహారం, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులను చదువుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, వారికోసం ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించాలన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వంటకాలను తహశీల్దారు పిఎన్‌డి.ప్రసాద్‌తో కలిసి రుచి చూసి ప్రశంసించారు. విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వి.వెంకట రాజు డిసిడిఒ ఎస్తేర్‌రాణి, ఎంఇఒలు సిహెచ్.సక్సేనారాజు, డి.శారద జ్యోత్స్న, ఎస్.సూర్జన్, టీచర్ ఎం.జయమణి, ఎం.మౌనిక, సిహెచ్.దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

వజ్రోత్సవాల విజయవంతంపై హర్షం

ప్రజాశక్తి– నిడదవోలు

మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ఆధ్వర్యంలో శనివారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. నిడదవోలు మున్సిపాలిటీ 60 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన వజ్రోత్సవాల విజయవంతానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆ వేడుకల్లో నిర్వహించిన కార్యక్రమాలు, వాటిలో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానం వంటి విషయాలను తెలిపారు. మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పుడు వరకు పని చేసిన చైర్మన్‌లను మాజీ కౌన్సిలర్లను, పట్టణాభివృద్ధికి కృషి చేసిన వారందరినీ సన్మానించినట్లు తెలిపారు. నిడదవోలును గ్రేడ్–2 నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసిన జిఒను వివరించారు. అనంతరం అజెండాలో పొందుపరిచిన పలు విషయాలపై చర్చించారు. మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లుల వసూలుకు కౌంటర్లు

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

జిల్లాలోనిని అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో విద్యుత్ బిల్లుల వసూళ్ల కౌంటర్లు ఆదివారం సెలవు రోజున కూడా పని చేస్తాయని సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.తిలక్ కుమార్ తెలిపారు. ఈ విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలతో పాటు, ఎపిఇపిడిసిఎల్ సెక్షన్ ఆఫీస్ కలెక్షన్ కౌంటర్లు, ఎటిపి సెంటర్లలో ఆదివారం చెల్లించవచ్చునన్నారు.

ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

నేను, అనగా షేక్ అంజన్ బిబి, భర్త షేక్ గాలిబ్, ఆధార్‌కార్డు, నెం.610759006941, ఇంటి. నం.3–32/1, సాలిపేట, వేలివెన్ను, ఉండ్రాజవరం మండలం నివాసిని. నా తాలూకు ఒరిజినల్ సర్టిఫికెట్లు జిరాక్స్ నిమిత్తం వేలివెన్ను నుండి ఉండ్రాజవరం వెళుచుండగా, మార్గమధ్యంలో పడిపోయినవి. ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైనను నా పేరు మీద ఉన్న సర్టిఫికెట్లు దొరికిన యెడల పై అడ్రస్ లోని ఈ క్రింది నెంబర్లు, 9652626605, 9151198357 కు తెలియజేయ గలరు.

షేక్ అంజన్ బిబి
భర్త షేక్ గాలిబ్, ఇంటి.నెం.3-32/1,
సాలిపేట, వేలివెన్ను, ఉండ్రాజవరం మండలం.

మహారాజశ్రీ ముమ్మిడివరం సివిల్‌జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.31/2025 in O.S.No.30/2020

Between:-
సానబోయిన సత్యనారాయణమూర్తి ...D.Hr
And
1. కముజు వీర వెంకట రామచంద్రరావు తండ్రి సత్యనారాయణ, క్రాపశంకరాయగూడెం, అయినవిల్లి మండలం
2. కముజు దుర్గాలక్ష్మి భర్త వీర వెంకట రామచంద్రరావు, క్రాపశంకరాయగూడెం,అయినవిల్లి మండలం ...J.D.rs

ఈపైన E.P. ని D.Hr, J.D.rs పై డిక్రి బాకీ వసూలుకు నిమిత్తం J.D.rs తాలూకు E.P. ని షెడ్యూలు దాఖలు ఆస్తిని వేలం వేయించి వసూలు ఇప్పించమని మున్నగు పరిహారములు కోరుచు దాఖలు చేసియున్నారు. సదరు J.D.rs తాలూకు ఈదిగువ పేర్కొన్న షెడ్యూలు ఆస్తికి (E.P.Schedule Property) వేలం నిమిత్తం వాయిదా ది.15-12-2025వ తేదీ అయివున్నది. వాయిదా రోజు ఉదయం గం॥10.30ని॥ లగాయతు పై కోర్టు నందు పై కోర్టు వారిచే వేలం నిర్వహించబడును. ఆసక్తి గల వారు స్వయంగా వేలం పాటలో పాల్గొని పాడుకోవచ్చును. వివరములకు శ్రీ కోర్టువారి నజారత్ ఆఫీసు నందు గాని, D.Hr,అడ్వకేట్స్ వారి ఆఫీసును సంప్రదించి తెలుసుకోవచ్చును.

(E.P.Schedule Property)
(వేలం ఆస్తి వివరం)

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లా (పూర్వం తూర్పుగోదావరి జిల్లా) ముమ్మిడివరం మండలం, ముమ్మిడివరం సబ్‌రిజిష్ట్రీ, కొత్తలంక గ్రామం తాల్కూ, జిరాయితీ, పల్లం భూమి య.0-50 సెంట్లు, రి.స.నెం.643/1 నకు హద్దులు.
తూర్పు : కంచర్ల సూర్యనారాయణ మూర్తిగారి భూమి, **దక్షిణం** : కోర్ల సుబ్బారావు గారి భూమి, **ఉత్తరం** : కంచర్ల సూర్యనారాయణ మూర్తి గారి భూమి, **పడమర** : పితాని చంద్రరావు గారి భూమి ఈ హద్దులు మధ్య య.0-50సెంట్లు పల్లం భూమి నానాఫల వృక్షములు మామూలు వీధి మార్గము సర్వం సహా.

D.Hr Value : Rs.5,00,000/-
Amin Value : Rs.15,00,000/-
J.Dr. Value not known

కుచ్చర్లపాటి తాతాంరాజు
గుత్తుల శ్రీనివాసరావు
కుమారి మట్ట రమ్య
ముమ్మిడివరం అడ్వకేట్స్, ముమ్మిడివరం
ది.28-11-2025 9440041751,9440528135

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
M.V.O.P.No.468/2022

Between:-
Kona Anantha Padmaja Lakshmi and 2 Others ...Petitioners
And
Yadla Pavan and 2 Others ...Respondents

R6. Gokula Finance Limited, Rep.,by its Manager, Sri Krishna Nilayam 2nd Floor, Sri Gokul TVS, RTC Complex, Internal Road, Rajahmahendravaram, E.G.Dt.

పై నంబరు పిటిషన్‌లో 6వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.12-12-2025సం॥రం** తేదీ **ఉదయం 10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీకోర్టువారు తీర్మానించెదరు

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)

T.B.K.సత్యేంద్రకుమార్
రాజమండ్రి అడ్వకేట్
28-12-2025 రాజమండ్రి

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
A.R.B.E.P.No.117/2025 in M.V.O.P No.221/2019

Between:-
Godi Prasad Babu ...DHR/Petitioner
And
Shaik Karimulla & Anothers ...JDRs/Respondents

To.JDR1. Shaik Karimulla S/o.Khaja Babu, Muslim, Aged 33 years, Driver of Maruthi Zen LX car bearing No.AP5S6698, D.No.2-4-53/11, Manga Street, Municipal Colony, Amalapuram.

పై నెంబరు ఇ.పి.లో1వ జె.డి.ఆర్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 22-12-2025 సం॥రం** తేదీ ఉదయం **గం॥10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P.లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు E.P. మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

C.దీప్తినీరజ
రాజమండ్రి అడ్వకేట్,రాజమండ్రి
29-11-2025 సెల్.9878422449

In the Court of the VI Additional District Judge at Kakinada
O.S.No. 80/2025

Between:-
Pinisetti Venkateswara Rao ...Plaintiff
And
Chavvakula Sravani ...Defendant

To. defendant:-
Chavvakula Sravani W/o. Chavvakula Srinivasu, Business, D.No.1-69, Main Road, Repuru Village, Kakinada Rural Mandal, Kakinada District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.10-12-2025సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.LAKSHMAJI RAO(VENU)
Advocate, Kakinada
Cell.9866211196

In the Court of the VI Additional District Judge at Kakinada
I.A.No.593/2025, O.S.No. 80/2025

Between:-
Pinisetti Venkateswara Rao ...Petitioner/Plaintiff
And
Chavvakula Sravani ...Respondent/Defendant

To. Respondent:-
Chavvakula Sravani W/o. Chavvakula Srinivasu, Business, D.No.1-69, Main Road, Repuru Village, Kakinada Rural Mandal, Kakinada District.

పై నెంబరు పిటిషన్ లో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.10-12-2025సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.LAKSHMAJI RAO(VENU)
Advocate, Kakinada
Cell.9866211196

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
E.P.No.49/2013, O.S.No.113/2010

Between:-
మారిశెట్టి సత్తిరాజు ...పిటిషనరు / D.H.R
మరియు
పండు జాన్‌బాబు And Another ...రెస్పాండెంట్లు / J.D.R.s

To.
1. పండు జాన్‌బాబు తండ్రి ముసలయ్య, కూనవరం గ్రామం, ఉప్పలగుప్తం మండలం
2. బొంతు సోమబ భర్త పండు జాన్‌బాబు
-do- -do-

పై దావా డిక్రి బాకీ వసూలు నిమిత్తం E.P. పిటిషను షెడ్యూలు ఆస్తి రెస్పాండెంట్లుకు చెందినది కోర్టులో వేలం వేయించి వసూలు యిప్పించవలసినదిగా పిటిషను దాఖలు చేయగా కోర్టువారి ప్రొసీడింగ్సు ప్రకారం రెస్పాండెంట్లుకు ఆర్డరు 21 రూలు 66 సి.పి.సి వేలం నోటీసు ఆర్డరు యిచ్చినందున రెస్పాండెంట్లుకు కోర్టు ద్వారా నోటీసులు పంపించిననూ తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసులు పంపమని ఉత్తర్వులు యిచ్చియున్నారు. **ది.04-12-2025** సం॥తేదీన ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, న్యాయవాది వారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.

షెడ్యూలు

తూర్పుగోదావరిజిల్లా (ప్రస్తుతం డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా) కూనవరం పంచాయితీ ఉప్పలగుప్తం మండలం 1/3rd వాటా in RCC బిల్డింగు BEARING యింటి నెంబరు 1-06 య.0.06 సెంట్లులో R.S.No.153/1 కు హద్దులు.
తూర్పు : బొంతు ప్రసాదు భూమి
దక్షిణం : పెయ్యల వీర రాఘవులు మరియు మెరక జగన్నాధం భూమి
పడమర, మరియు ఉత్తరం : పెయ్యల నరసమ్మ భూమి
పిటిషనరు విలువ : రు.1,50,000/-

నల్లా ప్రభాకర్, నల్లా సురేష్
అమలాపురం పిటిషనర్లు న్యాయవాదులు
ది.28-11-2025 అమలాపురం